# TET cum TRT – 2018

## LP - TELUGU

1. The Archaeologist who discovered Mohenjodaro in 1922 was

    1. Daya Ram Sahni
    2. Aurel Stein
    3. **R.D. Banerjee**
    4. M.G. Majumdar

    1922లో మొహంజదారోను కనుగొన్న పురావస్తు శాస్త్రవేత్త

    1. దయారాం సాహ్ని
    2. ఆరెల్ స్టెయిన్
    3. **ఆర్.డి. బెనర్జీ**
    4. ఎం.జి. ముజుందార్

2. This country took an historic decision of permitting women to drive from June 24, 2018

    1. **Saudi Arabia**
    2. Kenya
    3. Somalia
    4. Uganda

    జూన్ 24, 2018న మహిళలను వాహనాలు నడుపుటకు అనుమతినిచ్చి చారిత్రక నిర్ణయం తీసుకొనిన దేశం

    1. **సౌది అరేబియా**
    2. కెన్యా
    3. సోమాలియా
    4. ఉగాండా

3. The Indian State situated on the border of Afghanistan

1. Arunachal Pradesh
2. **Jammu and Kashmir**
3. Assam
4. Punjab

ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో గల భారతీయ రాష్ట్రం

1. అరుణాచల ప్రదేశ్
2. **జమ్మ్ మరియు కాశ్మీర్**
3. అస్సాం
4. పంజాబ్

4. The Supreme Court of India was inaugurated on

1. 26th January, 1950
2. **28th January, 1950**
3. 15th August, 1947
4. 15th August, 1950

భారతీయ సుప్రీంకోర్టు ప్రారంభించబడిన సంవత్సరం

1. జనవరి 26, 1950
2. **జనవరి 28, 1950**
3. ఆగష్టు 15, 1947
4. ఆగష్టు 15, 1950

5. National Literacy Mission has been recast as

1. National Rural Health Mission
2. Sarva Shiksha Abhiyan
3. Janani Suraksha
4. **Saakshar Bharat**

జాతీయ అక్షరాస్యతా మిషన్ పేరు ఇలా మార్చబడింది.

1. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్
2. సర్వ శిక్షా అభియాన్
3. జననీ సురక్ష
4. **సాక్షర్ భారత్**

6. The amount of water vapour in air is called

1. Mist
2. Fog
3. **Humidity**
4. Rain

గాలిలో నీటి ఆవిరి పరిమాణాన్ని ఇలా పిలుస్తారు.

1. మంచు
2. పొగమంచు
3. **సాంద్రత**
4. వర్షం

7. Television was invented by

1. **John Logie Baird**
2. Sony
3. Charles Ginsberg
4. John Carbutt

టెలివిజన్‌ను కనుగొన్నది.

1. **జాన్ లూగీ బయర్డ్**
2. సోనీ
3. చార్లెస్ గిన్స్‌బర్గ్
4. జాన్ కార్బుట్

8. The recipient of Jnanpith Award in 2017 was

1. Shankha Ghosh
2. Ravuri Bharadwaja
3. **Krishna Sobti**
4. Amar Kant

2017 జ్ఞానపీఠ అవార్డు గ్రహీత

1. శంక ఘోష్
2. రావూరి భరద్వాజ
3. **కృష్ణ సోబ్తి**
4. అమర్ కాంత్

9. The National tree of India is

1. The Neem
2. **The Banyan**
3. The Tamarind
4. The Pipal

భారతదేశ జాతీయ వృక్షం

1. వేప
2. **మర్రి**
3. చింత
4. రావి

10. The Author of the book "The Test of My Life" is

1. Sunil Gavaskar
2. Kapil Dev
3. Sachin Tendulkar
4. **Yuvraj Singh**

"ద టెస్ట్ ఆఫ్ మై లైఫ్" గ్రంథకర్త

1. సునీల్ గవాస్కర్
2. కపిల్ దేవ్
3. సచిన్ టెండుల్కర్
4. **యువరాజ్ సింగ్**

11. The number of rings linked together in the Olympic symbol

ఒలింపిక్ గుర్తులో జతచేయబడిన వలయముల సంఖ్య

1. 4
**(2.) 5**
3. 6
4. 7

12. The United Nations Day is celebrated on

**(1.) 24th October**
2. 22nd June
3. 1st November
4. 24th September

ఐక్య రాజ్య సమితి దినోత్సవాన్ని జరుపుకునే రోజు

**(1.) అక్టోబరు 24**
2. జూన్ 22
3. నవంబరు 1
4. సెప్టెంబరు 24

13. The number of Union Territories in India are

భారతదేశంలో కేంద్రపాలిత ప్రాంతముల సంఖ్య

**(1.) 7**
2. 6
3. 8
4. 9

14. The scheme launched by Government of India for direct transfer of LPG subsidy to consumers is

ఎల్.పి.జి. సబ్సిడీని నేరుగా బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన పథకం

1. PMUY
2. IPDS
3. UDAY
4. **PAHAL**

15. The headquarters of the Central Zoo Authority established in 1992 at

1. Chennai
2. Mumbai
3. **New Delhi**
4. Hyderabad

1992లో ఏర్పరచబడిన సెంట్రల్ జూ అథారిటీ ప్రధాన కార్యాలయం

1. చెన్నై
2. ముంబయి
3. **న్యూఢిల్లీ**
4. హైదరాబాద్

16. PAN is a 10 digit alpha – numeric number allotted by the

1. Department of Commerce
2. Department of Expenditure
3. Department of Pensions
4. **Income Tax Department**

10 అంకెలు, అక్షరములతో సమ్మిళితమైన పాన్ నెంబరును వీరు కేటాయిస్తారు.

1. వాణిజ్య విభాగం
2. వ్యయ విభాగము
3. పెన్షన్ విభాగం
4. **ఆదాయపన్ను విభాగం**

17. Measles Rubella (MR) Vaccination campaign targeting children age group from

1. Birth to 9 months
2. 3 months to 9 months
3. 5 months to 9 months
4. **9 months upto 15 years**

మీసెల్స్ రుబెల్లా టీకా గూర్చి చేసే ప్రచారం ఈ వయసు పిల్లలను లక్ష్యంగా పెట్టుకున్నది

1. పుట్టుక నుండి తొమ్మిది నెలలు
2. మూడు నెలల నుండి తొమ్మిది నెలలు
3. అయిదు నెలల నుండి తొమ్మిది నెలలు
4. **తొమ్మిది నెలల నుండి పదిహేను సంవత్సరాల వరకు**

18. India’s position in the production of salt in the world.

ప్రపంచంలో ఉప్పు ఉత్పత్తిలో భారతదేశ స్థానం

1. 1
2. 2
3. **3**
4. 4

19. Children’s Film Society India (CFSI) was established in

భారత పిల్లల చలన చిత్ర సంస్థ ( CFSI) స్థాపించబడిన సంవత్సరం

1. **1955**
2. 1961
3. 1964
4. 1959

20. NITI Aayog is the successor to the

1. Human right commission
2. **Planning commission**
3. Finance commission
4. National commission for scheduled castes

ఈ సంస్థ స్థానంలో నీతి ఆయోగ్ ఏర్పడింది.

1. మానవ హక్కుల కమీషన్
2. **ప్రణాళికా సంఘం**
3. ఆర్థిక సంఘం
4. షెడ్యూలు కులాల జాతీయ కమీషన్

21. During the Vedic period, when the child attained the age of 5 years, home education commenced by performing Saraswathi Puja. Home education means,

1. Kutumbavidya
2. Vidyasamajya
3. **Vidyarambha**
4. Prathamavidya

వేదకాలంలో బాలలకు 5 సంవత్సరముల వయస్సు రాగానే ఇంటివిద్యను సరస్వతి పూజతో ప్రారంభించేవారు. ఇంటి విద్య అనగా,

1. కుటుంబ విద్య
2. విద్యాసమాజ్య
3. **విద్యారంభ**
4. ప్రథమ విద్య

22. Select the incorrect match

1. Snataka- Accomplished student
2. Upanayana- initiation of a child into Brahmacharya
3. Gurudakshina- teacher's fee
4. **Samavartana- Certificate**

ఏ జత సరైనది కాదు

1. స్నాతకం - సాధించిన విద్యార్థి
2. ఉపనయనం - బాలుని బ్రహ్మచర్యంలోకి ప్రవేశపెట్టడం
3. గురుదక్షిణ - గురువుకిచ్చే మూల్యం
4. **సమవర్తనం - ధృవీకరణ పత్రం**

23. School records and registers can be classified under all the following heads except -

1. Financial records
2. **Technical records**
3. Educational records
4. Equipment registers

పాఠశాల రికార్డులు, రిజిస్టర్ల వర్గీకరణలో లేనిది

1. ఆర్థిక రికార్డులు
2. **సాంకేతిక రికార్డులు**
3. విద్యా రికార్డులు
4. సామాగ్రి రికార్డులు

24. An inappropriate function of Progress Report

1. It helps the parents to know about the progress of their children in the curricular as well as co-curricular work and thereby enables them to take necessary steps to improve their children.
2. It serves as a link between the home and the school which is very important for the progress of the children.
3. It has an effect on the children who have a natural desire to please their parents by their consistent and strenuous efforts to show good results.
4. **It helps the teachers and parents to check the results of other students and compare their results with their own kids' results.**

ఈ కింది తెల్పిన వాటిలో ప్రోగ్రెస్ రిపోర్టు విధులలో అనుచితమైనది

1. పాఠ్యప్రణాళికలో, సహపాఠ్యకార్యక్రమాల్లో పిల్లల పురోగతి గురించి వారి తల్లిదండ్రులు తెలుసుకొనుటకు సహాయపడుతుంది తద్వారా వారి పిల్లలను మెరుగుపరచడానికి అవసరమైన చర్యలను తీసికోవడానికి వీలు కల్పిస్తుంది
2. పాఠశాలకి ఇంటికి మధ్య వారిధివలే పిల్లలు పురోగతిలో ఒక ముఖ్య పాత్రవహిస్తుంది
3. నిరంతరం కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులను సంతోష పెట్టాలనుకునే సహజ కోరిక వున్న పిల్లల మీద ప్రభావం చూపిస్తుంది.
4. **ఇతర విద్యార్థుల ఫలితాలను పరీక్షించి, వారి ఫలితాలను తమ పిల్లల ఫలితాలతో సరిపోల్చడానికి ఇది ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు సహాయపడుతుంది**

25. This article of the Universal Declaration of Human Rights endows everybody in the world with the right to education

1. Article 19 (1)
2. **Article 26(1)**
3. Article 45
4. Article 15(1)

మానవహక్కుల సార్వత్రిక ప్రకటనలోని ఈ అధికరణ ప్రపంచంలో ప్రతి ఒక్కరి విద్యాహక్కులకు అండగా నిలుస్తుంది.

1. 19 (1) వ అధికరణ
2. **26 (1) వ అధికరణ**
3. 45 వ అధికరణ
4. 15 (1) వ అధికరణ

26. In a bid to improve admissions in Andhra Pradesh Government schools, the School Education Department started a campaign in June 2018 with the name:

1. Badiki Vasta
2. **Mana Vooru-Mana Badi**
3. Badi Pelustondi
4. Vidyanjali

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలను మెరుగుపరచడానికి పాఠశాల విద్యాశాఖ వారు జూన్ 2018లో ప్రారంభించిన ప్రచారాన్ని ఇలా పిలుస్తారు

1. బడికి వస్తా
2. **మనవూరు – మనబడి**
3. బడి పిలుస్తోంది
4. విద్యాంజలి

27. The RTI Act 2005 has come into force on,

(1.) **12th October 2005**

2. 15h June 2005

3. 15th October 2005

4. 12th September 2005

సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చిన తేది

(1.) **12 అక్టోబరు 2005**

2. 15 జూన్ 2005

3. 15 అక్టోబరు 2005

4. 12 సెప్టెంబరు 2005

28. As per RTE Act 2009, the minimum number of working days in an Academic Year for I to V classes are

(1.) **200 working days**

2. 150 working days

3. 190 working days

4. 215 working days

విద్యాహక్కు చట్టం 2009 (RTE Act 2009) ప్రకారం ఒక విద్యాసంవత్సరంలో I – Vవ తరగతులకు ఉండాల్సిన కనీస పనిదినములు

(1.) **200 పనిదినములు**

2. 150 పనిదినములు

3. 190 పనిదినములు

4. 215 పనిదినములు

29. This is incorrect regarding assessment according to NCF 2005

1. At ECCE and Classes I and II of the Elementary Stage, assessment must be purely qualitative judgments of children's activities in various domains

2. At Class III to Class VIII of the Elementary Stage a variety of methods may be used, including oral and written tests and observations.

3. At Class IX to class XII of the Secondary and Higher Secondary Stages, assessment may be based more on tests, examinations and project reports for the knowledge-based areas of the curriculum, along with Self-assessment.

4. **Term-wise examinations could be commenced from Class I onwards when children are more psychologically ready to study large chunks of material and, to spend a few hours in an examination room, working at answering questions.**

జాతీయ విద్యాప్రణాళిక చట్రం–2005 (NCF 2005) ప్రకారం అంచనా వేయటానికి సంబంధించి ఈ కింది వానిలో సరైనది కానిది

1. పూర్వప్రాథమిక స్థాయి, I మరియు II ప్రాథమిక స్థాయి తరగతులలో విద్యార్జనను పిల్లల కార్యక్రమాలను వివిధ రంగాలకు సంబంధించిన గుణాత్మక అంచనా వేయడానికి

2. ప్రాథమిక స్థాయిలో III నుండి VIII తరగతులలో వివిధ రకాల పద్ధతులు, అవి మౌఖికపరీక్ష, రాత పరీక్ష మరియు పరిశీలన వంటివి చేర్చబడ్డాయి

3. సెంకడరీ, హయ్యర్ సెకండరీ IX నుండి XII తరగతులలో విద్యాప్రణాళికలో అంచనా వేయడం జ్ఞానాధార పరీక్షలు, ప్రాజెక్టు నివేదికలతోబాటు స్వీయ అంచనాల ద్వారా జరుగును

4. **ఒకటవ తరగతి నుండే విద్యార్థులు చాలా వరకు ఎన్నో అంశాలను చదవగలిగే మానసిక సంసిద్ధతతో వుంటారు కాబట్టి వారికి ప్రతి మూడు నెలలకు వారు చదివిన అంశాల ఆధారంగా పరీక్షాగదిలో కొద్ది గంటలు ప్రశ్నలకు సమాధానాలు వ్రాయగలరు**

30. Large classes would do ‘serious damage to the quality of teaching’ and that ‘in crowded classrooms, all talk of creative teaching ceases to have any significance’- this is a warning given in a report by

1. Secondary Education Commission
2. **Kothari Commission**
3. Hunter Commission
4. National Policy on Education (1986)

‘ఎక్కువ మందిగల తరగతులలో బోధన నాణ్యతకు తీవ్ర నష్టం చేకూరుతుంది, రద్దీగా వున్న తరగతి గదుల్లో సృజనాత్మకతకు ప్రాముఖ్యత లోపిస్తుంది’ అని హెచ్చరించినది

1. సెకండరీ విద్యాకమీషన్
2. **కొఠారి కమీషన్**
3. హంటర్ కమీషన్
4. జాతీయ విద్యావిధానం (1986)

31. In the examination hall, students do not make use of this type of memory while answering the questions

1. Logical memory
2. Active memory
3. Associative memory
4. **Immediate memory**

పరీక్ష హాలులో ప్రశ్నలకు జవాబులు వ్రాసేటపుడు వీనిలో ఒక స్మృతిని విద్యార్థులు ఉపయోగించరు.

1. తార్కిక స్మృతి
2. క్రియాత్మక స్మృతి
3. సంసర్గ స్మృతి
4. **తక్షణ స్మృతి**

32. A student of 9th class wanted to learn a lesson through programmed learning. It means he is following the learning theory propagated by

1. E.L. Thorndike
2. **B.F. Skinner**
3. I.P. Pavlov
4. Max Wertheimer

9వ తరగతి చదివే ఒక విద్యార్థి ఒక పాఠ్యాంశాన్ని కార్యక్రమయుత అభ్యసన ద్వారా నేర్చుకోవాలనుకున్నాడు. ఆ విద్యార్థి అవలంభిస్తున్న అభ్యసన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినవారు.

1. ఇ.యల్. ధార్న్‌డైక్
2. **బి.యఫ్. స్కిన్నర్**
3. ఐ.పి. పావ్‌లోవ్
4. మాక్స్ వర్దైమర్

33. A student named Amala, learned Sanskrit and after some time she learned computing. The transfer of learning that takes place in this context

1. Positive transfer
2. Bilateral transfer
3. Negative transfer
4. **Zero transfer**

అమల అనే విద్యార్థిని మొదట సంస్కృతం నేర్చుకుంది, తరువాత కంప్యూటర్ నేర్చుకుంది. ఈ సందర్భంలో జరిగే అభ్యసన బదలాయింపు

1. అనుకూల బదలాయింపు
2. ద్విపార్శ్వ బదలాయింపు
3. ప్రతికూల బదలాయింపు
4. **శూన్య బదలాయింపు**

34. One of the following statements is not correct.

1. Intelligence is the ability to learn
2. Intelligence is the ability to deal with abstraction
3. **Intelligence is the ability to memorise**
4. Intelligence is the ability to adjust

ఈ క్రింది ప్రవచనాలలో సరికానిది.

1. ప్రజ్ఞ అంటే నేర్చుకొనే సామర్థ్యం
2. ప్రజ్ఞ అంటే అమూర్త విషయాలను అర్థం చేసుకోవడం
3. **ప్రజ్ఞ అంటే కంఠస్థం చేసుకునే సామర్థ్యం**
4. ప్రజ్ఞ అంటే సర్దుబాటు చేసుకొనే సామర్థ్యం

35. Mr. Mahesh, a teacher has the habit of observing his students very keenly. He observed one of his students Mr. Anil as highly creative. This is based on the student's,

1. **Divergent thinking**
2. Abstract thinking
3. Concrete thinking
4. Convergent thinking

మహేష్ అనే ఉపాధ్యాయునికి తన విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించే అలవాటు ఉంది; అతని విద్యార్థులలో ఒకడైన అనిల్ చాలా సృజనాత్మకత కలవాడుగా గమనించాడు. దీనికి ఆధారం ఆ విద్యార్థికిగల .....

1. **విభిన్న ఆలోచన**
2. అమూర్త ఆలోచన
3. మూర్త ఆలోచన
4. సమైక్య ఆలోచన

36. Rorschach Ink Blot and Thematic Apperception tests are based on one of the following defence mechanisms

1. Repression
2. **Projection**
3. Rationalization
4. Compensation

రోషాక్ సిరా మరకలు మరియు థిమాటిక్ అప్పర్‌సెప్షన్ పరీక్షలు ఈ క్రింది వానిలో ఒక రక్షక తంత్రంపై ఆధారపడి తయారు చేయబడ్డాయి.

1. దమనము
2. **ప్రక్షేపణము**
3. హేతుకీకరణము
4. పరిహారం

37. A teacher assigned a variety of tasks to cater the different aspects of intelligence of his students. He is influenced by,

1. Alfred Binet
2. Daniel Golman
3. William Stern
4. **Howard Gardner**

ఒక ఉపాధ్యాయుడు తన విద్యార్థుల వివిధ ప్రజ్ఞలకనుగుణంగా వారికి రకరకాల పనులు ఇవ్వడం జరిగింది. ఆ ఉపాధ్యాయుడు వీరి ద్వారా ప్రభావితం కాబడ్డాడు.

1. ఆల్‌ఫ్రెడ్ బినే
2. డానియెల్ గోల్‌మెన్
3. విలియం స్టెర్న్
4. **హోవార్డ్ గార్డనర్**

38. A student who was caught in the examination for cheating says, that other students also cheated. It is,

1. **Projection**
2. Rationalization
3. Repression
4. Identification

పరీక్ష సమయంలో కాపీకొడుతూ పట్టుబడ్డ విద్యార్థి ఇతర విద్యార్థులు కూడా కాపీ కొట్టారు అని చెప్పడం దీనికి ఉదాహరణ

1. **ప్రక్షేపణము**
2. హేతుకీకరణము
3. దమనము
4. తాదాత్మీకరణము

39. The tests that are very useful in vocational guidance

1. Intelligence tests
2. Attitude tests
3. Achievement tests
4. **Aptitude tests**

వృత్తిపర మార్గదర్శకత్వంలో ఎక్కువగా ఉపయోగపడే పరీక్షలు

1. ప్రజ్ఞ పరీక్షలు
2. వైఖరి పరీక్షలు
3. సాధన పరీక్షలు
4. **సహజ సామర్థ్య పరీక్షలు**

40. The students of $8^{th}$ class in a school likes to hear the lecture of Pavani teacher, because she uses audio-visual aids very frequently in her class. This means that this teacher is influenced by the principles of,

1. Trail and error learning
2. **Classical conditioning**
3. Social learning
4. Insight learning

ఒక పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు, పావని టీచర్ క్లాసులంటే చాలా ఇష్టపడతారు. ఎందుకంటే పావని టీచర్ తన బోధనలో ఎక్కువగా దృశ్య శ్రవణ ఉపకరణాలు వాడతారు కనుక. అంటే పావని టీచర్‌ని ఈ సిద్ధాంత నియమాలు ప్రభావితం చేశాయి.

1. యత్నదోష అభ్యసనం
2. **శాస్త్రీయ అభ్యసనం**
3. సామాజిక అభ్యసనం
4. అంతర్‌దృష్టి అభ్యసనం

## CONTENT

41. 'ఇచ్చిన పదాల పట్టిక ఆధారంగా వాక్యాలు రాయడమనడం' అనేది ఈ విద్యాప్రమాణానికి చెందినది.

    **(1.) చదవడం - రాయడం**

    2. ప్రాజెక్టు

    3. సృజనాత్మకత

    4. ప్రశంస

42. ధనహీనుడు - సమాసం పేరు.

    1. షష్ఠీ తత్పురుష

    2. చతుర్థీ తత్పురుష

    3. సప్తమీ తత్పురుష

    **(4.) తృతీయా తత్పురుష**

43. షష్ఠి గడియలు - అంటే

    1. ఆరు గడియలు

    **(2.) రోజు మొత్తం**

    3. సుబ్రహ్మణ్య షష్ఠి

    4. పగటికాలం

44. “రాజావారి తోటలో రోజాపూలు, చూసేవారే కాని కోసేవారు లేరు.”

ఇది ఒక

1. సామెత
2. జాతీయం
3. **పొడుపుకథ**
4. అభ్యర్థన

45. ‘తెలుగు బిడ్డ’ శతక కవి

1. కరుణశ్రీ
2. **నార్ల చిరంజీవి**
3. నార్ల వెంకటేశ్వరరావు
4. పక్కి అప్పలనరసయ్య

46. ‘రి’ వర్ణము ‘ఋ’ వర్ణముతో యతి చెల్లినచో దానిని ఇలా అంటారు.

1. సరసయతి
2. **రీవిరమము**
3. ఋకారస్వరూపయతి
4. ప్రాదియతి

47. 2019 లో ఉగాదితో ప్రారంభమయ్యే తెలుగు సంవత్సరం

1. విళంబి
2. శుభకృతు
3. **వికారి**
4. విశ్వావసు

48. "ఆ సోగ కన్నుల పజ్జన్ నిను నీవు దిద్దుకొని సంతోషించు చున్నాడవా!" – అన్న కవి

1. **జాషువ**
2. కరుణశ్రీ
3. దాశరథి
4. నాళం కృష్ణారావు

49. వాలిని ఋష్యమూక పర్వతం మీదకు రారాదని శపించిన మహర్షి

1. దుర్వాస మహర్షి
2. సుతీక్ష్ణ మహర్షి
3. **మతంగ మహర్షి**
4. అత్రి మహర్షి

50. పుత్రుడు – దీనికి వికృతి పదం.

**(1.) బొట్టెడు**

2. బుట్టెడు

3. బుడ్డెడు

4. బుడ్డడు

51. " ప్రబోధం" పాఠం ఈ గ్రంథంలోనిది.

1. వసంతలేఖలు

**(2.) శారదలేఖలు**

3. గృహలక్ష్మి

4. మా చెట్టు నీడ ముచ్చట్లు

52. వాజి, తేజి, సైంధవము అనే పర్యాయపదాలు ఉన్న పదం

1. ఏనుగు

2. సింహం

3. ఒంటె

**(4.) గుఱ్ఱం**

53. అభిప్రాయము, శాస్త్రము, జాతి – అనే నానార్థాలనిచ్చే పదం

1. వంశము

2. ధర్మము

3. మదము

(4.) **మతము**

54. కింది కవులను వారి రచనలతో జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| (అ) | తెలుపు నలుపు | (య) | దువ్వూరి రామిరెడ్డి |
| (ఆ) | నాలుగ్గాళ్ళ మండపం | (ర) | పిలకా గణపతిశాస్త్రి |
| (ఇ) | యువక స్వప్నం | (ల) | ఫలికంటి కృష్ణారెడ్డి |
| (ఈ) | మణిదీపిక | (వ) | విద్వాన్‌విశ్వం |

(1.) **అ–వ, ఆ–ల, ఇ–య, ఈ–ర**

2. అ–వ, ఆ–య, ఇ–ల, ఈ–ర

3. అ–య, ఆ–ర, ఇ–ల, ఈ–వ

4. అ–ల, ఆ–వ, ఇ–ర, ఈ–య

55. భాషలో విశేషార్థాన్నిచ్చే పదబంధం......

1. సామెత

(2.) **జాతీయం**

3. స్వత్వం

4. పొడుపు కథ

56. కుత్సితముగాని దరిగల్గినది అనే వ్యుత్పత్తిని తెల్పేపదం.

1. వారిధి

2. రత్నాకరం

(3.) **అకూపారం**

4. సాగరం

57. ఆదరణ, కృతజ్ఞతాభావం, మానవసంబంధాలను తెల్పడమే ఉద్దేశంగా గల పాఠం.

1. చిత్రగ్రీవం

(2.) **గోరంతదీపాలు**

3. మాప్రయత్నం

4. జానపదుని జాబు

58. "నేను హంసను కొట్టాను కాబట్టి అది నాదే" ఈమాటలను......

1. దేవదత్తుడు న్యాయాధికారితో అన్నాడు

2. గౌతముడు దేవదత్తునితో అన్నాడు

3. దేవదత్తుడు శుద్ధోదనునితో అన్నాడు

(4.) **దేవదత్తుడు గౌతమునితో అన్నాడు**

59. శారదాశాసనం ప్రకారం వివాహ వయస్సు

**(1.) అమ్మాయిలకు 14 సం.; అబ్బాయిలకు 18 సం.**

2. అమ్మాయిలకు 18 సం.; అబ్బాయిలకు 21 సం.

3. అమ్మాయిలకు 21 సం.; అబ్బాయిలకు 22 సం.

4. అమ్మాయిలకు 16 సం.; అబ్బాయిలకు 21 సం.

60. కింది పాదాలను పద్యక్రమంలో గుర్తించండి.

(అ) పలుమాఱుమ్మ ధురత్వమున్నతుల సంభావింతురేగాని త

(ఆ) కలితు లోనముల్ భుజించుచు నినుం గన్నెత్తియుం జూతురే

(ఇ) త్ఫల హేతుక్రమవృక్షముందలప రెవ్వారైన, నట్లే రమా

(ఈ) ఫలము ల్మెక్కెడివారు తత్ఫల రసాస్వాద క్రియాలోలురై

1. ఇ, ఆ, ఈ, అ

2. ఈ, ఇ, ఆ, అ

**(3.) ఈ, అ, ఇ, ఆ**

4. అ, ఈ, ఇ, ఆ

61. దివ్య బాగాచదివింది. దివ్య మంచి పేరు తెచ్చుకుంది.

ఈ వాక్యాలకు సరియైన సంశ్లిష్ట వాక్యం

1. దివ్యబాగా చదువుతూ మంచిపేరు తెచ్చుకుంది

**(2.) దివ్యబాగా చదివి మంచిపేరు తెచ్చుకుంది**

3. దివ్యబాగా చదువకున్నా మంచిపేరు తెచ్చుకుంది

4. దివ్యబాగా చదివింది కనుక మంచిపేరు తెచ్చుకుంది

62. కింది రెండు వరుసలలో పరస్పర సంబంధం కలవి గుర్తించండి.

| మొదటి వరుస | | రెండో వరుస | |
|---|---|---|---|
| (అ) | కల | (య) | నిషేధార్థం |
| (ఆ) | ఇచ్చు | (ర) | సంభావన |
| (ఇ) | వచ్చు | (ల) | సామర్థ్యార్థం |
| (ఈ) | వద్దు | (వ) | అనుమత్యర్థం |

**(1.) అ – ల, ఆ – వ, ఇ – ర, ఈ – య**

2. అ – వ, ఆ – ర, ఇ – ల, ఈ – య

3. అ – ర, ఆ – వ, ఇ – ల, ఈ – య

4. అ – వ, ఆ – ల, ఇ – ర, ఈ – య

63. 'గాథాసప్తశతి' – కావ్యభేదాలలో ఈ విభాగానికి చెందినది.

1. ఉదాహరణం

2. ఆఖ్యాయిక

3. ప్రబంధము

**(4.) ముక్తకం**

64. “దినకర పవనాగ్నితుహిన దీప్తుల కరిగాన్” ఈ పద్యపాదం

1. ఆటవెలది
2. ద్విపద
3. **కందం** (circled)
4. తేటగీతి

65. కింది వానిలో శ్లేషాలంకారానికి ఉదాహరణ

1. రాజా! నీవే కీర్తిమంతుడవు; చంద్రుడేకాంతిమంతుడు
2. దేశభాషలందు తెలుగులెస్సయని రాయలు లెస్సగాపలికినాడు
3. **నీవేల వచ్చెదవు** (circled)
4. నీ ముఖచంద్రుడు అందరినీ ఆకర్షిస్తున్నాడు

66. ‘ఐ, ఔ’ – లను వ్యాకరణ పరిభాషలో ఇలా అంటారు.

1. సవర్ణాలు
2. యణ్ణులు
3. గుణాలు
4. **వృద్ధులు** (circled)

67. వానరము – అనే మాటకు వ్యుత్పత్తి

1. వేగముగా పోవునది
2. **నరుని వలె ఉండునది** (circled)
3. వనమునందు చరించునది
4. వాననీటిని త్రాగి జీవించునది

68. అడుగు – నానార్థాలు

(1.) **పాదము, ప్రశ్నించు**

2. పాతాళము, ప్రవాహము

3. అధోభాగము, పద్యము

4. క్రిందిది, చివరిది

69. అన్నం అడిగితే సున్నం పెట్టినట్లు' – ఈ సామెతకు అర్థం

(1.) **ఆశించినదానికి వ్యతిరేకంగా జరగడం**

2. కష్టపడ్డా తగిన ఫలితం దక్కకపోవడం

3. అనుకోని అదృష్టం పట్టడం

4. అప్రయత్నంగా విజయం లభించడం

70. మరచిపోక, పోకచెక్కలు తీసుకురా! – ఈవాక్యంలోని అలంకారం.

1. లాటానుప్రాస

(2.) **ఛేకానుప్రాస**

3. వృత్త్యనుప్రాస

4. అంత్యానుప్రాస

71. పద్యం మొత్తంలో 16 సూర్యగణాలు ఉండే ఛందస్సు

1. తేటగీతి

2. కందం

3. ద్విపద

(4.) **ఆటవెలది**

72. ఇవి ధాతువుకు ముందు చేరడంవల్ల అర్థంలో మార్పులు సంభవిస్తాయి.

1. విభక్తులు

2. ఉపవిభక్తులు

(3.) **ఉపసర్గలు**

4. ప్రత్యయాలు

73. కంద పద్యంలో బేసిస్థానంలో ఉండకూడని గణానికి ఉదాహరణ పదం

(1.) **వరాన్ని**

2. సరిగా

3. దేవత

4. పలికెను

74. “ఆగామి సేతుబంధాను రూపంబుగాఁ
జేయుగుణావర్తమో యనంగ” ఈ పద్యపాదంలోని అలంకారం

1. ఉపమ
2. అర్థాంతరన్యాస
3. అనన్వయం
4. **ఉత్ప్రేక్ష**

75. జామాత్రంశ – సంధి విడదీస్తే

1. జామాత్రు + అంశ
2. **జామాతృ + అంశ**
3. జామాత్ర + అంశ
4. జామాత + రంశ

76. కింది రెండు వరుసలలో పరస్పరం సంబంధం గల అంశాలను గుర్తించండి

| కావ్యాలు | ఆశ్వాసాల సంఖ్య |
|---|---|
| (అ) కాశీఖండం | (య) 8 |
| (ఆ) మనుచరిత్ర | (ర) 5 |
| (ఇ) నృసింహపురాణం | (ల) 7 |
| (ఈ) మార్కండేయ పురాణం | (వ) 6 |

1. అ – ర, ఆ – వ, ఇ – ల, ఈ – య
2. అ – య, ఆ – ల, ఇ – వ, ఈ – ర
3. **అ – ల, ఆ – వ, ఇ – ర, ఈ – య**
4. అ – ల, ఆ – య, ఇ – ర, ఈ – వ

77. మేడి – ఈ పదానికి ఉత్తర మాండలికరూపం

1. మేడి

2. మేడితోక

**(3.) పాలె**

4. మేడు

78. కింది వాక్యాలను సంఘటన క్రమంలో అమర్చండి

(అ) అది పాతదైనా అందంగా అగుపిస్తున్నది

(ఆ) అక్కడ ఒక ఆశ్రమాన్ని చూశాడు రాముడు

(ఇ) మిథిలానగర సమీపానికి చేరుకున్నారు విశ్వామిత్ర రామలక్ష్మణులు

(ఈ) కాని జన సంచారమే లేదు

1. ఆ, అ, ఇ, ఈ

2. ఇ, ఈ, ఆ, అ

3. ఇ, ఈ, అ, ఆ

**(4.) ఇ, ఆ, అ, ఈ**

79. 'జబ్బులు వస్తే వైద్యానికి ఎంతో ఖర్చవుతుంది.' – ఈవాక్యం

1. క్త్వార్థకం

2. అప్యర్థకం

**(3.) చేదర్థకం**

4. శత్రర్థకం

80. కింది వానిలో ప్రాసనియతి లేని శతకం

(1.) **తెలుగుబాల**

2. సుమతి

3. కుమార

4. దాశరథి

81. "వాక్యం రసాత్మకం కావ్యమ్" అనే కావ్య నిర్వచనం గల గ్రంథం

1. కావ్యప్రకాశం

(2.) **సాహిత్యదర్పణం**

3. ధ్వన్యాలోకం

4. నాట్యశాస్త్రం

82. "అలంకార సర్వస్వము" గ్రంథకర్త

(1.) **రుయ్యకుడు**

2. ముకులభట్టు

3. భట్టతౌతుడు

4. హేమచంద్రుడు

83. కింది వానిలో అర్థగ్రామ్యతకు ఉదాహరణ

1. దాహము

2. పూర్వసువాసిని

3. **కంపు**

4. సభికులు

84. 'జీవితం రేడియో సెట్టుకి – భర్త ఏరియల్, భార్య ఎర్తు' – అన్నవారు

1. సి.నా.రె

2. శ్రీ. శ్రీ

3. ఆత్రేయ

4. **ఆరుద్ర**

85. నంగనాచి, దేవర – తెలుగులోకి వచ్చి చేరిన ఈ భాషాపదాలు

1. **కన్నడం**

2. తమిళం

3. ఒడియా

4. మరాఠి

86. మంచన "కేయూరబాహుచరిత్ర" కృతిభర్త

1. హరిహరనాథుడు

2. తిక్కన సోమయాజి

3. వెన్నెలకంటి సిద్ధయమంత్రి

(4.) **నందూరి గుండ మంత్రి**

87. కింది వానిలో కర్మధారయ సమాసానికి ఉదాహరణ

1. వేవెలుగు

2. గుణోన్నతుడు

(3.) **శ్వేతకపోతం**

4. జనుపనార

88. 'శ్వాసత–నాదత' అనెడి ధ్వని మార్పునకు ఉదాహరణ

1. రక్తము – ఇరకతము

(2.) **చెముడు – జెముడు**

3. చెప్పుట – సెప్పుట

4. రాజు – అరసు

89. 'కపిల కన్నులు' – అనే పదం

1. గ్రామ్యం

(2.) **అనింద్య గ్రామ్యం**

3. దేశ్యం

4. తద్భవం

90. కిందివానిలో సరియైన నిర్వచనం

**(1.)** **కవిత్వము హృదయ సంబంధి ; విమర్శనం మేధాసంబంధి.**

2. కవిత్వము మేధాసంబంధి; విమర్శనం హృదయ సంబంధి.

3. కవిత్వము, విమర్శనము – హృదయసంబంధాలు

4. కవిత్వము, విమర్శనము – మేధాసంబంధాలు

91. దూత శబ్దానికి అమహత్వంలో సాధురూపం

1. దూతము

2. దూతుcడు

**(3.)** **దూత**

4. దూతడు

92. "లయాత్మకమైన సౌందర్య సృష్టి" కవిత్వం అని నిర్వచనం చెప్పిన పాశ్చాత్య విమర్శకుడు.

1. వర్డ్స్ వర్త్

2. రస్కిన్

3. లాంబర్న్

**(4.)** **ఎడ్గార్ అలన్‌పో**

93. వాఙ్మయ ప్రక్రియలలో ప్రేయసివలె హృదయావర్జకమైనవి

1. వేదాలు

2. పురాణాలు

**(3.) కావ్యాలు**

4. శాస్త్రాలు

94. తెలుగులో 'యాత్రాచరిత్ర' ప్రక్రియకు ఆద్యుడు

1. కోలాచలం శేషాచలకవి

**(2.) ఏనుగుల వీరాస్వామయ్య**

3. చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి

4. వెన్నెలకంటి సుబ్బారావు

95. తెలుగులో తాలవ్యాచ్చులు, నిరోష్ఠ్యాలు అయినవి

**(1.) ఇ – ఈ – ఎ – ఏ**

2. ఉ – ఊ – ఒ – ఓ

3. అ – ఆ – ఇ – ఎ

4. ఇ – ఉ – ఈ – ఏ

96. అత్త్వసంధిలో అన్యకార్యమునకుదాహరణ

1. దూతయితడు

2. మేనల్లుడు

3. చింతాకు

**(4.) ఒకానొక**

97. బాలపల్లవ గ్రాస కషాయ కంఠ కలకంఠ వధూకల కాకలీధ్వనితో ఏడ్చిన ప్రబంధనాయిక

1. వరూథిని

(2.) **సత్యభామ**

3. గిరిక

4. కలభాషిణి

98. "కావ్యంతు జాయతే జాతు కస్యచిత్ ప్రతిభావతః" అంటూ కావ్యహేతువులలో ప్రతిభకు పట్టం కట్టినవాడు.

(1.) **భామహుడు**

2. మమ్మటుడు

3. జగన్నాథుడు

4. విశ్వనాథుడు

99. వ్యాకరణ కార్యం ద్వారా సాధింపబడే నిండుసున్న

1. సిద్ధ ఖండబిందువు

2. సిద్ధ పూర్ణబిందువు

(3.) **సాధ్య పూర్ణబిందువు**

4. సాధ్య ఖండబిందువు

100. వ్యక్తివాచి అయిన 'భీముడు' అనే పదం – 'బలవంతుడు' అనే సామాన్యవాచిగా మారడం

1. అర్థ సంకోచం
2. అర్థ సౌమ్యత
3. అర్థ గ్రామ్యత
4. **అర్థ వ్యాకోచం**

101. "కొల్లాయి గట్టితేనేమి" అన్నపాట రచించిన కవి

1. కవికొండల వెంకట్రావు
2. గుఱ్ఱం జాషువా
3. తుమ్మల సీతారామమూర్తి చౌదరి
4. **బసవరాజు అప్పారావు**

102. రాముడు వేసిన బాణం దెబ్బకు మారీచుడు సముద్రంలో పడ్డాడు.

పై వాక్యంలోని ధాతుజ విశేషణం

1. **వేసిన**
2. దెబ్బకు
3. సముద్రంలో
4. పడ్డాడు

103. తెలుగులో సూక్తులుగా నిలిచిన 'ఊరకరారు మహాత్ములు', 'మాటతిరుగలేరు మానధనులు' వంటి సూక్తులు గల గ్రంథరాజం

1. శ్రీమదాంధ్ర రామాయణం
2. శ్రీమదాంధ్ర మహాభారతం
3. **శ్రీమదాంధ్ర మహాభాగవతం** (circled)
4. శ్రీమదాంధ్ర దేవీభాగవతం

104. అచ్చునను సరించి వచ్చునది

1. అనునాసికము
2. **అనుస్వారము** (circled)
3. ఔపవిభక్తికము
4. ప్రాతిపదికము

105. 1910 లో జన్మించి తెలుగుజాతికి గర్వకారకుడైన గొప్పకవి

1. దేవులపల్లి కృష్ణశాస్త్రి
2. అడవి బాపిరాజు
3. **శ్రీరంగం శ్రీనివాసరావు** (circled)
4. శ్రీరంగం నారాయణబాబు

106. కావ్య ప్రయోజన నిర్ధారణలో భారతీయులకు, ఆంగ్లేయులకు గల సామ్యం

1. ఆనందాస్వాదనము
2. కర్తవ్యోపదేశము
3. కీర్తిప్రాప్తి
4. **ఆనందోపదేశములు**

107. చిగురుఁగేలు – సమాసం

1. **ఉపమాన పూర్వపద కర్మధారయం**
2. విశేషణ పూర్వపద కర్మధారయం
3. విశేషణ ఉత్తరపద కర్మధారయం
4. ఉపమాన ఉత్తరపద కర్మధారయం

108. తెలుగులోకి చేరిన ఫ్రెంచిపదాలు

1. బొప్పాయి, గోబి
2. **ఫిరంగి, కమాను**
3. బాల్చీ, లాల్చీ
4. వీలునామా, లాంతరు

109. తెలుగులో భావకవిత్వోద్యమాన్ని ఆవిష్కరించిన రచన

**(1.) రాయప్రోలువారి 'లలిత'**

2. గురజాడ వారి 'కన్యక'

3. నాయని వారి 'ఎంకిపాటలు'

4. శ్రీ శ్రీ 'మహాప్రస్థానం'

110. వ్యాకరణ పరిభాషలో సంశ్లేషము – అనగా

1. సంధివశంబున అక్షరలోపంబు

**(2.) మీది హల్లుతో గూడి యుండుట**

3. ప్రకృతి భావము

4. యథాతథ స్థితియందు నుండుట

111. గుణీభూత వ్యంగ్యకావ్యమునే ఉత్తమ మధ్యమ కావ్యములుగా విభజించిన లాక్షణికుడు

1. ఆనందవర్ధనుడు

2. విశ్వనాథుడు

**(3.) జగన్నాథుడు**

4. మమ్మటుడు

112. బాలవ్యాకరణోద్యోతం రచించినవారు

1. దువ్వూరి వేంకట రమణశాస్త్రి

2. దూసి రామ్మూర్తి పంతులు

3. ఉప్పులూరి విశ్వేశ్వరశాస్త్రి

**(4.) వజ్జల చిన సీతారామ శాస్త్రి**

113. కిందివానిలో ముదాదులలో లేనిది

1. ముదము

2. ఉపానహము

3. స్రజము

**(4.) మదము**

114. లభ్యమైన వానిలో తొలితెలుగు యక్షగానం రచించిన వారు.

1. కాకర్ల త్యాగరాజు

**(2.) కందుకూరి రుద్రకవి**

3. విజయరాఘవుడు

4. రఘునాథనాయకుడు

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబును గుర్తించండి.**

ఒక్కొక్కప్పుడు సంఘమున దురాచారములు ప్రబలుటచే సంస్కరణ మవసరమగుచుండును. అట్టి తఱిఁ గవులును రచయితలును దమ కావ్యముల ద్వారా సంస్కరణాభిప్రాయములను బ్రచారముచేసి సంఘమునుద్ధరించుటకు యత్నించుచుందురు.

115. పైపేరాలో ప్రబలుట – అనగా

1. తరుగుట
2. **పెరుగుట**
3. పుట్టుట
4. అదృశ్యమగుట

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబును గుర్తించండి.**

ఒక్కొక్కప్పుడు సంఘమున దురాచారములు ప్రబలుటచే సంస్కరణ మవసరమగుచుండును. అట్టి తఱిఁ గవులును రచయితలును దమ కావ్యముల ద్వారా సంస్కరణాభిప్రాయములను బ్రచారముచేసి సంఘమునుద్ధరించుటకు యత్నించుచుందురు.

116. పైపేరాననుసరించి కావ్యప్రాదుర్భావ కారణం

1. దురాచారాధిక్యత లేమి
2. కవుల ఉత్సాహం
3. భాషోద్ధరణ
4. **సంఘోద్ధరణ యోచన**

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబును గుర్తించండి.**

ఒక్కొక్కప్పుడు సంఘమున దురాచారములు ప్రబలుటచే సంస్కరణ మవసరమగుచుండును. అట్టి తఱిఁ గవులును రచయితలును దమ కావ్యముల ద్వారా సంస్కరణాభిప్రాయములను బ్రచారముచేసి సంఘమునుద్ధరించుటకు యత్నించుచుందురు.

117. దురాచారములు – అనే సమాసం

1. షష్ఠీతత్పురుషము
2. నఞ్ తత్పురుషము
3. **విశేషణ పూర్వపద కర్మధారయము**
4. రూపకము

**కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబును గుర్తించండి.**

ఇంగిలికంబునం దడిపి యెత్తు కసీసపు రెంటెమో యన
న్నింగి గరుత్పరంపరల నిగ్గున లేఁదొగ రెక్కె; నంత వీ
చెం గలశాబ్ధిమీఁగడల జి డ్డెఱిఁగించెడు కమ్మగాడ్పు; నిం
గడు మ్రోత; పెన్దిరువడిం గని; రాఖగరాజు మూఁపునన్

118. పై పద్యంలోని అలంకారం

1. **ఉత్ప్రేక్ష**
2. పరికరం
3. అర్థాంతరన్యాసం
4. అనన్వయం

**కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబును గుర్తించండి.**

ఇంగిలికంబునం దడిపి యెత్తు కసీసపు రెంటెమో యన
న్నింగి గరుత్పరంపరల నిగ్గున లేఁదొగ రెక్కఁ; నంత వీ
చెం గలశాబ్ధిమీఁగడల జి డ్డెఱిఁగించెదు కమ్మగాడ్పు; నిం
గడు మ్రోత; పెన్దిరువడిం గని; రాఖగరాజు మూఁపునన్

119. కలశాబ్ధి మీఁగడల జిడ్డెఱిఁగించెదు –
ఇక్కడ ఉన్న తపరకరణాధారితమైన సంధి

1. సరళాదేశ సంధి
2. సవర్ణదీర్ఘ సంధి
3. ప్రాతాది సంధి
4. **ఉత్వసంధి** (circled)

**కింది పద్యాన్ని చదివి ప్రశ్నకు జవాబును గుర్తించండి.**

ఇంగిలికంబునం దడిపి యెత్తు కసీసపు రెంటెమో యన
న్నింగి గరుత్పరంపరల నిగ్గున లేఁదొగ రెక్కఁ; నంత వీ
చెం గలశాబ్ధిమీఁగడల జి డ్డెఱిఁగించెదు కమ్మగాడ్పు; నిం
గడు మ్రోత; పెన్దిరువడిం గని; రాఖగరాజు మూఁపునన్

120. పెన్దిరువడి – అను మాటకు అర్థం

1. కవ్వడి
2. తుంబురుడు
3. నారదుడు
4. **గరుత్మంతుడు** (circled)

# METHODOLOGY

121. 'భాష అనేది ప్రత్యేక నియమాల ఆధారంగా నిర్మించిన ప్రత్యేక వాక్యాల సముదాయం' అన్న భాషాశాస్త్రవేత్త

    1. రామచంద్రవర్మ
    2. కాంట్
    3. **ఛామ్‌స్కీ**
    4. మాక్స్‌ముల్లర్

122. 'లోకంలోని వ్యవహారాలను బట్టే పదాలకు అర్థాలు ఏర్పడతాయి' అన్న అభిప్రాయం వ్యక్తంచేసిన వారు

    1. నిఘంటుకారులు
    2. **వైయాకరణులు**
    3. తాత్వికవాదులు
    4. భాషాశాస్త్రవేత్తలు

123. ఆధునికుల స్వరవర్ణనం ప్రకారం 'అ' ఉచ్చారణలో కరణం

    1. జిహ్వామూలం
    2. **జిహ్వామధ్యం**
    3. జిహ్వాగ్రం
    4. మూర్ధం

124. విద్యాపరంగా ఊహాజనిత సుదూర గమ్యాలు

(1.) **విద్యాదర్శాలు**

2. విద్యోద్దేశాలు

3. విద్యా లక్ష్యాలు

4. విద్యా స్పష్టీకరణలు

125. ప్రపంచంలో అత్యధిక భాషలుగల భాషా కుటుంబం

1. ఇండో యూరోపియన్

2. సైనో–టిబెటన్

3. ట్రాన్స్–న్యూగినియా

(4.) **నైజర్–కాంగో**

126. తెలుగు వర్ణాలలోని హల్లుల సంఖ్య

1. 34

(2.) **22**

3. 19

4. 40

127. 'మనుషులు ఏమి కలిగి ఉన్నారో అది నాగరికత' అన్న వ్యక్తి

1. క్రోబర్

2. ఎల్‌వుడ్

(3.) **మెకైవర్**

4. పిడ్డింగ్‌టన్

128. పారశీకులు బాణాలవంటి గుర్తులతో వాడిన లిపిని ఇలా అంటారు.

1. క్వీపా

(2.) **క్యూనిఫారం**

3. ఖరోష్టి

4. బ్రాహ్మి

129. జిగ్‌సా విధానాన్ని ప్రతిపాదించినవారు

1. ఆర్థర్ హ్యూడ్

2. బెంజిమన్ ఓర్ఫ్

(3.) **ఇలియట్ అరన్‌సన్**

4. క్రత్‌హోల్

130. భాషా నైపుణ్యాలు

(1.) **పరస్పరాశ్రితాలు**

2. పరస్పర భిన్నాలు

3. ఏకాశ్రితాలు

4. బహురూపాశ్రితాలు

131. సంస్థాగత ప్రణాళిక

1. స్వల్పకాలికం

2. తాత్కాలికం

(3.) **దీర్ఘకాలికం**

4. మధ్యకాలికం

132. నియంత్రిత పరిస్థితుల్లో ఒక బోధనా ప్రవర్తనను నియంత్రించి మెరుగుపరచే బోధనా విధానం.

1. స్థూలబోధన

**(2.) సూక్ష్మబోధన**

3. బృందబోధన

4. బహుళబోధన

133. కింది వాటిలో సరియైన సూక్ష్మ బోధనా సోపానక్రమం

1. నైపుణ్య ప్రదర్శన; నిర్వచన; వాతావరణసృష్టి; బోధన పరిపుష్టి, పాఠ్యపథకతయారీ

2. నైపుణ్య నిర్వచన; ప్రదర్శన; పాఠ్యపథక తయారీ; బోధన పరిపుష్టి, వాతావరణసృష్టి

3. నైపుణ్య నిర్వచన; పాఠ్యపథక తయారీ; ప్రదర్శన; వాతావరణసృష్టి; బోధన పరిపుష్టి,

**(4.) నైపుణ్య నిర్వచన; ప్రదర్శన; పాఠ్యపథక తయారీ; వాతావరణసృష్టి; బోధన పరిపుష్టి**

134. 'నీకు తెలిసిన ఒక కుటుంబం గొప్పతనాన్ని గూర్చి నీ మిత్రునికి లేఖ రాయుము' ఇది ఈ భాషాప్రమాణానికి చెందింది.

1. పదజాలం

2. స్వీయరచన

**(3.) ప్రశంస**

4. చదివి, అవగాహన చేసుకోవడం

135. 'సూర్యుడు, దినకురుడు, పతంగుడు, ఆదిత్యుడు, హరిదశ్వుడు, ద్యుమణి, తరణి – ఈ పదాలలో ఒక్కొక్క దానిని ఉపయోగించి ఒక్కొక్క అర్థవంతమైన వాక్యం రాయండి'' అను సూచన ఈ భాషాప్రమాణానికి చెందింది.

(1.) **పదజాలం**

2. సృజనాత్మకత

3. ప్రశంస

4. చదవడం, అవగాహనచేసుకోవడం

136. తెలుగులో సంగ్రహణాత్మక మూల్యాంకనానికి సిద్ధంచేసే ప్రశ్నపత్రంలో అంతర్గత ప్రశ్నల ఎంపికకు పరిమితమైనది.

1. లఘు ప్రశ్నలు

(2.) **వ్యాసరూప ప్రశ్నలు**

3. అతిలఘు ప్రశ్నలు

4. లక్ష్యాత్మక ప్రశ్నలు

137. సాధారణంగా మాధ్యమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో చేపట్టదగిన సహపాఠ్య కార్యక్రమం

1. జిగ్‌జాగ్ పుస్తకం తయారీ

2. మట్టితో నమూనాలు

3. ఆల్బమ్‌లు

(4.) **నాటకీకరణం**

138. నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలకు కేటాయింపబడిన మార్కుల శాతం

1. 10%

**(2.) 20%**

3. 30%

4. 40%

139. విద్యార్థులకు వివిధ సాహిత్య ప్రక్రియలను గూర్చి తెలియజేస్తూ కవి ఇతరుల వలన విని చెప్పిన దానిని ఇలా పిలుస్తారని చెప్తావు.

1. ఖండకావ్యము

2. ఆఖ్యానము

**(3.) ఉపాఖ్యానము**

4. చంపూకావ్యము

140. తరగతిలో తెలుగు కవుల వివరాలు తెలియజేస్తూ 'సుభద్ర' కావ్య రచయితగా వీరిని పేర్కొంటావు.

1. ఆరుద్ర

**(2.) గురజాడ**

3. విశ్వనాథ

4. రాయప్రోలు

141. భావకవిత్వంపై తిరుగుబాటును వివరిస్తూ 'డాడాయిజము' దీని ఫలితంగా వెలువడిన ఉద్యమమని తెలియజేస్తావు.

(1.) **మొదటి ప్రపంచయుద్ధం**

2. రెండవ ప్రపంచయుద్ధం

3. భారత చైనా యుద్ధం

4. భారత పాకిస్తాన్ యుద్ధం

142. సంస్కృత ప్రత్యయములుగల శబ్దములు, తెలుగు పదములు కలిపి చేసిన రచనా రీతిని ఇలా అంటారు.

1. అచ్చికశైలి

2. సంస్కృత పద భూయిష్టశైలి

3. విచిత్రశైలి

(4.) **మణిప్రవాళశైలి**

143. విద్యార్థులకు అనువాద విషయాలను తెలియజేస్తూ సంస్కృతములో ఉన్న నాటకములను తెలుగులోనికి అనువదించుట ఈయనతో ప్రారంభమైందని ప్రకటిస్తావు.

1. మారన

2. కేతన

(3.) **మంచన**

4. జక్కన

144. వ్యాసరూప ప్రశ్నలు

**(1.) సరఫరా రకం**

2. బంధితాంతర రకం

3. ఎంచుకొనే రకం

4. విషయాశ్రయ రకం

145. వాచకాల బోధనలో ఉపాధ్యాయులకు ఉపయుక్తమైనది

1. అభ్యసన దీపిక

**(2.) అధ్యాపక దర్శిని**

3. కృషి పుస్తకము

4. పెద్ద పుస్తకము

146. ఒక బోధన వ్యూహ కేంద్రకంలో ఒక ముఖ్యమైన అంశం

**(1.) సవాలు స్వభావాన్ని వివరించే నిర్ధారణ**

2. సవాలు స్వభావాన్ని తిరస్కరించే విధానం

3. సవాలు స్వభావాన్ని ఎదుర్కోలేని నిర్ణయం

4. సవాలు స్వభావానికి దూరంగా ఉండటం

147. విద్యార్థికి – విద్యార్థికి, విద్యార్థికి – ఉపాధ్యాయునికి మధ్య సంభాషణలు నిర్మాణాత్మక తరగతి గదిలో నిత్యం జరుగుతాయి. ఈ ఉపగమనాన్ని ఇలా అంటారు.

1. ఒప్పంద ఉపగమం

**(2.) పరస్పర ప్రతిచర్యా ఉపగమం**

3. స్వేచ్ఛాఉపగమం

4. స్వీయ ప్రతిస్పందన ఉపగమం

148. 9, 10 తరగతులలో భాషకు చెందిన మొదటి ప్రశ్నపత్రంలో వ్యక్తీకరణ, సృజనాత్మకతలకు కేటాయించబడిన మార్కులు

1. 10
2. 12
3. **18** (circled)
4. 40

149. వ్యాకరణ బోధనలో మనోవిజ్ఞాన శాస్త్రానికి అనుకూలమైన పద్ధతి

1. నిగమనోపపత్తి పద్ధతి
2. **అనుమానోపపత్తి పద్ధతి** (circled)
3. సూత్ర పద్ధతి
4. నిష్పత్తి పద్ధతి

150. ఒక వ్యక్తి తన అంతర్గత సంఘర్షణలకు సంబంధించిన నటనను ప్రదర్శించడమనేది ఒక

1. నాటిక
2. **సైకోడ్రామా** (circled)
3. రోల్ ప్లే
4. మూకాభినయం

151. కనీస అభ్యసన స్థాయిలలో (కుదించక ముందు) 'భాషలో ఉన్న, సంప్రదాయ, అసంప్రదాయ భేదాలను అభ్యసించడం' ఈ సామర్థ్యానికి ఉపసామర్థ్యం.

1. భావావగాహనం
2. స్వయం అధ్యయనం
3. ప్రాయోగిక వ్యాకరణం
4. **భాషోపయోగం**

152. కింది వానిలో స్పష్టీకరణ లక్షణం

1. **పరీక్షాంశాలను రూపొందించడానికి ఆధారభూతమవుతాయి.**
2. పూర్వ నిర్ణీతాలు
3. పరిశీలించదగిన ప్రవర్తనా మార్పులను సూచిస్తాయి
4. సంపూర్ణ వాక్యాలుగా ఉంటాయి

153. 'శబ్దాల అర్థం శబ్దాంతికమై ఉంటుంది' – ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరచిన వైయాకరుణుడు

1. పాణిని
2. **పతంజలి**
3. భట్టోజీ దీక్షితులు
4. వరదరాజు

154. ఆంధ్రమహాభారతం శాంతిసప్తకంలో లేని పర్వం

1. అశ్వమేధపర్వం

(2.) **సౌప్తికపర్వం**

3. ఆశ్రమవాసపర్వం

4. మౌసలపర్వం

155. విద్యార్థులకు దండక ప్రక్రియను వివరిస్తూ తెలుగులో దండక సాహిత్యానికి ఆద్యుడుగా ఈయనను పేర్కొంటావు.

(1.) **నన్నయ**

2. ఎఱ్ఱన

3. శ్రీనాథుడు

4. పింగళి సూరన

156. 'నా వీణ' అను రచన చేసిన అభ్యుదయ కవి

1. అనిశెట్టి సుబ్బారావు

2. దాశరథి

3. రమణారెడ్డి

(4.) **నారపురెడ్డి**

157. పద్యబోధనకు తగిన శ్రవ్య ఉపకరణం

1. రేడియో

(2.) **టేప్‌రికార్డర్**

3. స్లైడ్స్

4. టెలివిజన్

158. ఉపవాచక బోధనలో అనుసరించదగిన సోపాన క్రమాన్ని గుర్తించండి.

1. శీర్షికా ప్రకటన, ఉన్ముఖీకరణ, కథనం, మౌనపఠనం, చర్చ
2. ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, మౌనపఠనం, చర్చ, కథనం
3. ఉన్ముఖీకరణ, కథనం, మౌనపఠనం, చర్చ, శీర్షికా ప్రకటన
4. **ఉన్ముఖీకరణ, శీర్షికా ప్రకటన, కథనం, మౌనపఠనం, చర్చ**

159. సూక్ష్మబోధన పరిమితులలో ఒకటి

1. **బోధన ఒక సంక్లిష్ట విషయం. దానిని నైపుణ్యాలుగా విడదీయడం కష్టం.**
2. పాఠం మొత్తం ఒకేసారి బోధించవచ్చు.
3. దీని వలన ధన వ్యయం తక్కువ
4. భావనలకు ప్రాధాన్యతనిస్తుంది.

160. 'తొమ్మిదో తరగతి పద్యరత్నాలు అనే పాఠంలో చెప్పిన గుణాలలో ఏ ఏ మంచి గుణాలను మీరు అలవరచుకోవాలనుకుంటున్నారో ఒక పట్టికలో చూపండి' – అను ప్రశ్న ఈ భాషాప్రమాణానికి చెందింది.

1. అవగాహన – ప్రతిస్పందన
2. సృజనాత్మకత
3. **ప్రశంస**
4. చదువండి – రాయండి.